ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 08 ఏప్రిల్, 2024 | పేజీలు : 05

## సిపిఆర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి




# దొమ్మడిపల్లి చెరువులో మట్టి దొంగలు



**ప్రజాపక్షం/చిట్యాల :** భూపాలపల్లి,చిట్యాల మండలాల లోని (ఎస్ఎం) కొత్తపల్లి,గోపాల పురం సరిహద్దు శివారులో గల దొమ్మడిపల్లి చెరువులోని మట్టిని అక్రమార్కులు జిల్లా ఉన్నతాధికారుల అండదండలతో జెసిబిల సాయంతో మట్టి తోడేసి టిప్పర్లతో సుదూర ప్రాంతాలకు మట్టి తరలిస్తూ మట్టి దొంగలు లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారని చెరువు ఆయకట్టు రైతులు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గం లోని ప్రధానమైన పెద్ద చెరువుల్లో దొమ్మడిపెల్లి చెరువు ఒకటి గా పేరున్న పెద్ద చెరువు అని ఈ చెరువు ఆయకట్టు కింద దాదాపు 10 గ్రామాల రైతులు వేలాది ఎకరాల పంట పొలాలు ఉంటాయని ఈ చెరువు నీరుతో రైతులు పంటలు సాగు చేసుకుని కష్ట పడి పొట్ట పోసుకొనేవారని గత జులై లో భారీ వర్షాల కారణంగా వందలాది సంవత్సరాల క్రితం నుండి ఉన్నటువంటి కట్ట బారివరద తాకిడికి చెరువు కట్ట గండి బడి వందలాది ఏకరాల భూములు సాగుకు పనికి రాకుండా పోయాయని తెలిపారు. అలాంటి చెరువులో మునుపెన్నడూ లేని విధంగా దొమ్మడి పల్లి చెరువులో మట్టి దొంగలు పడి జాతరను తలపించే విధంగా జెసిబిల సహాయంతో ట్రిప్పర్లలో మట్టి తీసుకెళ్తూ ఫంక్షన్ హాల్ కు, భూపాలపల్లి పట్టణానికి, హనుమకొండ, జమ్మికుంట, ఇటుక బట్టీలకు,సుదూర ప్రాంతాలకు మట్టి తరలిస్తు లక్షలుసొమ్ము చేసుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.గత నెల రోజుల నుండి ఈతంగమంతా జరుగుతున్న ఇరిగేషన్ అధికారులు మాత్రం అంటి ముట్టనట్టుగా ముట్టింది ముచ్చంగా ఉంటుంటే మట్టి మాఫియా ను రైతులు చెరువులోకి పోయి జెసిబి ని లారీలను అడ్డుకుంటే మట్టి దొంగల సమాధానం మాత్రం మేము ఉన్నతాధికారులకు లక్షల్లో డబ్బులు ముట్ట చెప్పామని మాకు అనుమతి పత్రాలు ఉన్నాయని మట్టి బ్రోకర్లు తెలపడంతో రైతులు ఏం చేయ లేని పరిస్థితుల్లో ఉన్నామని తెలిపారు.ఓ రియలే స్టేట్, ఓ ప్రజా ప్రతినిధి, మట్టి దొంగలు ఉన్నత జిల్లా అధికారుల కు ముడుపులు ముట్టజెప్పి చేతులు కలిపి చెరువులోని మట్టిని తోడిస్తు చెరువులోని మట్టిని లూటీ చేయడానికి పూనుకున్నారని తెలిపారు.భారీ వర్షాల వల్ల చెరువు గండిపడి రైతులు రెండు పంటలు కోల్పోయామని బాధలో ఉంటే అది పక్కనపెట్టి ఇరిగేషన్ అధికారులు మాత్రం చెరువును అభివృద్ధి లోకి తీసుకువచ్చి మళ్లీ రానున్న వానకాలం పంటకైన అందించే విధంగా కృషి చేయకుండాదందాదారులతో చేతులుకలిపి చెరువులోని మట్టి మొరం తోడేస్తుంటే నిమ్మకు నీరెత్తినట్టు పెదవి విప్పని మౌనం పాటిస్తూ మౌనం వెనుక అధికారులకు ఏముందనేది ప్రజలు ఆవేదన.

### ఎంఎల్ఏ ను బద్నాం చేస్తే ఊరుకునేది లేదు

కొంతమంది నాయకులు మాట్లాడుతూ అధికారులైన, రియల్ దందాదారులైన, ప్రజా ప్రతినిధులైన,నాయకులైన మట్టి మాఫియా దొంగలైన ఎవరైనా ఎంఎల్ఏ పేరును అనవసరంగా వాడుకొని బదునం చేస్తే ఊరుకునేది లేదని కొంతమంది పార్టీ నాయకులు కార్యకర్తలు వారిని హెచ్చరించారు. ఇప్పటికైనా చెరువులో నుండి మట్టి చెరువు ఆయకట్టు పొలాల పేరు చెప్పుకొని సుదూర ప్రాంతాల్లోకి తరలిపోకుండా, రైతుల పంట భూములలో వరదలతో కూడిన ఇసుక మేటలు, మట్టి దిబ్బలు చెరువు గండి పూడ్చే విధంగా ఇరిగేషన్ అధికారులు త్వరగా చర్యలు చేపట్టాలని వచ్చే వాన కాలం పంటకు రైతులకు నీరు అందించే విధంగా కృషి చేయాలని రైతులు అధికారులను కోరుకుంటున్నారు.

# ఇఫ్తార్ విందులో మంత్రి శ్రీధర్ బాబు



ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు

**ప్రజాపక్షం /మహాదేవపూర్ :** మండలకేంద్రంలోని జామా మస్జిద్లో ఆదివారం రాష్ట్ర ఐటి,పరిశ్రమలు,శాసన సభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులు శాలువాలతో సత్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తన గెలుపునకు సహకరించిన ముస్లిం సోదరులకు ధన్యవాదాలు తెలిపారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల అనంతరం అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చేపడతామని అన్నారు.పవిత్ర రంజాన్ పర్వదినాన్ని అందరూ సుఖశంతోశాలతో జరుపుకోవాలని ముందస్తుగా అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షుడు కోట రాజబాబు, ఎంపిపి రాణీ బాయి, జడ్పిటీసి గుడాల అరుణ, కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్, ఎంపిటీసి ఆకుతోట సుదాకర్, నాయకులు వామన్ రావు, వరప్రసాద్, శ్రీనివాస్, జామ మస్జిద్ కమిటీ అధ్యక్షుడు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందుకు హాజరైన మంత్రి



**ప్రజాపక్షం/టేక్మాల్ :** మండల కేంద్రమైనలో షాహిద్ అల్లాదర్గాలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ప్రెసిడెంట్ షేక్ మజర్ ఇచ్చిన ఇఫ్తార్ విందుకు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరై దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన ముస్లిం సోదరులకు ఆయన ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మ రమేష్, మండల నాయకులు సుబేదార్, మానికిషన్ తదితరులు పాల్గొన్నారు.

# పసుపుమయమైన మల్లన్న ఆలయం

### కన్నుల విందుగా పెద్దపట్నం
### మల్లన్న నామస్మరణలతో మారుమోగిన శైవ క్షేత్రం...



**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్దదైన జాతరగా శ్రీ ఐ నవోలు మల్లికార్జున స్వామి జాతరగా పిలుస్తారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రారంభమయ్య జాతర ఉగాది వరకు మూడు నెలలు కొనసాగుతుంది. ఈ జాతరకు దేశం నలమూరు నుండి హాజరై స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక మొక్కలు చెల్లించుకుంటారు. కోరిన వారికి కొంగుబంగారం చేసే మల్లికార్జున స్వామి దేవాలయాన్ని దర్శించుకున్న ప్రతిభక్తులు కోరిన కోరికలు కొలుస్తారు. బ్రహ్మోత్సవాలలో చివరి ఆదివారం 30 మంది ఒగ్గుపూజారులు 7 గంటలు శ్రమించి (50 ఫీట్స్అడ్డం 50 ఫీట్స్ నిలువు విస్తీర్ణంలో) మహా పెద్దపట్నం వేయడం జరిగినది, గొల్ల కేతమ్మ, బలిజ మేడాలమ్మ , మల్లికార్జున స్వామి వారి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగినది. అనంతరం దేవాలయ వీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు, మాట్లాడుతూ పెద్ద పట్నం కోసం వేలాదిగా భక్తులు తరలి వస్తారని ముందుగానే ఊహించి భక్తులకు కావలసిన సకల సౌకర్యాలు అందుబాటులో ఉంచడం జరిగింది అన్నారు. పెద్ద పట్నం కోసం దేశం నలుమూలల నుండి భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు ఐనవోలు మధుకర్ శర్మ, వేద పండితులు గట్టు పురుషోత్తమ శర్మ, విక్రాంత్ వినాయక్ జోషి, ఒగ్గు పూజారులు మజ్జిగ మహేందర్ మజ్జిగ మల్లయ్య, మజ్జిగ వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అంబటికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/ నర్సంపేట :** తెలంగాణ జనసమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ప్రముఖ సీనియర్ న్యాయవాది అంబటి శ్రీనివాస్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు హాజరై పూలబొకెను అందించిన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు వేముల సారంగం, దండెం రతన్‌కుమార్, ఖానాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపాణి, ఆదివాసీ నాయకులు కొట్టెం నర్సయ్య, ఎన్ఎస్‌యూఐ పట్టణ అధ్యక్షుడు కటారి ఉత్తమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపిపి

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త బోడ మంగ్యానాయక్ భద్రమ్మ దంపతుల కుమారుడు శ్రీకాంత్ మానసల వివాహానికి మండల ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు ముఖ్య అతిధిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట పార్టీ నాయకులు మౌలానా, గంగాపురం అనిల్, రాజు, మర్రి రామస్వామి, బోడ దేవ, ఎంపిటిసి పూలు, బోడ పున్నం, పాలకొండ ఐలయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి వినియోగంలో బస్టాండ్

**ప్రజాపక్షం/నెక్కొండ :** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాల నుండి బస్టాండ్‌లోకి బస్సులు వెళ్ళకపోవడంతో నిత్యం ప్రయాణికులు, బస్సు డ్రైవర్లు, తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎట్టకేలకు ప్రభుత్వం ఆర్టీసి అధికారులు స్పందించి బస్టాండ్‌లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో నేటి న ఉండి నెక్కొండ బస్టాండ్ వినియోగంలోకి వస్తుందన్ని, అన్ని బస్సులు బస్టాండ్‌లోకి రానున్నాయి. బస్టాండ్ కాంప్లెక్స్‌లో ఆర్టీసి అధికారులతో మాట్లాడుకుని వ్యాపారాలు చేసుకోవడానికి షట్టర్లు కూడా అందుబాటులోకి వచ్చాయి. దీనితో పాటు ప్రయాణికులకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుందని పలు వర్గాల ప్రజలు స్వచ్ఛంద సంస్థలను, యువజన సంఘాలను, కార్మిక సంఘాలను కోరారు.

## ఈ రోడ్డుకు మోక్షం ఎప్పుడు సారూ..

**ప్రజాపక్షం/రేగోడు :** మండలంలోని మర్పల్లి నుండి రేగోడ్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులు మార్గమధ్యంలో నిలిచిపోయిందని ప్రజలు వాహనదారులు ఆవేదన వ్యక్తిత్వం చేస్తున్నారు. గత ఐదు సంవత్సరాలుగా బ్రిడ్జ్ నిర్మాణ పనులు దాదాపు 500 మీటర్లు మార్గ మధ్యంలో నిలిచిపోవడంతో వాహనదారులకు ఇబ్బందిగా మారిందని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలని వాహనదారులు ప్రజలు కోరుతున్నారు.

## ఆర్‌టిఐపై పారదర్శకత ఉండాలి



**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర ప్రవంతిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు ఆర్‌టిఐ మాజీ సమాచార కమిషనర్ గుగులోత్ శంకర్‌నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమాచార హక్కు చట్టం అమలుపై ప్రభుత్వానికి పారదర్శకత, అధికారులు జవాబుదారిగా ఉండాలని రాష్ట్ర సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్ గుగులోత్ శంకర్‌నాయక్ అన్నారు. హన్మకొండలోని అంబేద్కర్ భవన్‌లో సమాచార హక్కు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల నుండి సహకారం లభించడం లేదన్నారు. అధికారుల్లో జవాబుదారితనం కొరవడిందన్నారు. సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఆ వ్యక్తికి కోరిన సమాచారం అందించాల్సిన బాధ్యత ఆయా అధికారులపై ఉందన్నారు. నిర్ణీత సమయంలోపు అందించకపోతే అప్పిలేట్ అధికారికి అప్పీల్ చేసుకోవచ్చన్నారు. ఇక్కడా స్పందన రాకపోతే రాష్ట్ర సమాచార చట్టం చీఫ్ కమిషనర్‌కు అప్పీల్ చేసుకోవాలన్నారు. కమిషన్ స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ సమావేశంలో సమాచార హక్కు చట్టం జాతీయ ఉపాధ్యక్షులు ఏటి అందనేయులు, రాష్ట్ర అధ్యక్షుడు ఎలిగేంద్ల వెంకటేష్, ఉమ్మడి వరంగల్ జిల్లా యూత్ ఫోరం అధ్యక్షుడు నమిండ్ల హరీష్, కుమారస్వామి, వరంగల్ జిల్లా యూత్ ఫోరం అధ్యక్షుడు సాదనబోయిన రాజు, వీరేందర్‌రెడ్డి, వెంకటేష్ యాదవ్, మల్లెపాక నాగరాజు, పవన్, రాఖీ, దేవిక, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత మనందరిదీ

**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా దేశంలో ఉన్నటువంటి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలలో ఎలాంటి అభివృద్ధికి ఈ కులాలు నోచుకోలేదని రాజ్యాంగాన్ని మార్చే కుట్ర కొన్ని పార్టీలు చేస్తున్నాయని అలాంటపుడు రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత మనందరిదని జాతీయ మాలమహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్యాల బాల్‌నర్సయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర పోస్టర్‌ను మాలమహానాడు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఎంతో మంది మేధావులతో కలిసి రాజ్యాంగాన్ని కుల,మత బేధాలు లేకుండా అన్ని వర్గాల అభివృద్ధి కోసం రాజ్యాంగాన్ని రచించారని కానీ కొన్ని రాజకీయ పార్టీలు రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తున్నందున జాతీయ మాలమహానాడు అధ్యక్షులు అద్దంకి దయాకర్, తెలంగాణ మాలమహానాడు అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో రాజ్యాంగ రక్షణ యాత్ర ఈనెల 2వ తేదీన ఆలీంపూర్‌లో ప్రారంభమై సోమవారం హైదరాబాద్‌లోని మెడ్చల్ సభతో ముగుస్తుందని కావున మేధావులు, రాజకీయాలకు అతీతంగా అందరు పాల్గొని సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు తమ్మడి మహేందర్, చిలుముల విజయభాస్కర్, మల్యాల రమేష్, సనాది క్రాంతి కుమార్, నర్సింగ శివకుమార్, బల్లె యాదగిరి, గొర్ల అబ్బయ్య, గొర్ల బాలనర్సయ్య, చిలుముల రమేష్, తమ్ముడి సంపత్, తదితరులు పాల్గొన్నారు.



## ముదిరాజ్‌ల రిజర్వేషన్‌పై మద్దతు ఇవ్వాలని కోరిన మెపా నాయకులు



**ప్రజాపక్షం/ నర్సంపేట :** తెలంగాణ ప్రభుత్వం ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీ మేరకు ఎలక్షన్ కోడ్ ముగిసిన వెంటనే ముదిరాజ్‌లను బిసిడి నుండి బిసిఏలోకి మార్చాలని, అందుకుగాను రాష్ట్రంలో అన్ని బిసి కులాల మద్దతు ఇవ్వాలని మెపా తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పులి దేవేందర్ అన్నారు. ఆదివారం జాతీయ బిసి సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్యను ఆయన నివాసం కలిసి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈసందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ టిఎస్‌పిఎస్‌సి ఉద్యోగ నోటిఫికేషన్స్ ప్రక్రియలను ప్రారంభం చేయడానికి సన్నాహాలు చేస్తున్నదని, కావున దానిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈ రిజర్వేషన్ ప్రక్రియనరు ఎలక్షన్ కోడ్ ముగిసిన వెంటనే ప్రారంభించాలన్నారు. అందుకోసం అన్ని బిసి కుల సంఘాలు కూడా ముదిరాజ్‌ల ఆర్థిక జీవన పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని మద్దతు ఇచ్చి సహకరించాలన్నారు. ఈకార్యక్రమంలో బిసి సంఘం జాతీయ కార్యదర్శి పగిడాల సుధాకర్, మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొట్లపల్లి సంజీవన్ కుమార్, గౌరవాధ్యక్షులు జగన్మోహన్, శివ, పెండ్యాల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ రక్షణకు పోరాటం



నర్సాపూర్‌కు చేరుకున్న రక్షణ యాత్ర

**ప్రజాపక్షం/నర్సాపూర్ :** బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా రాజ్యాంగ వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తూ దేశంలో అలర్లు సృష్టిస్తున్నారని జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న రాజ్యాంగ రక్షణ యాత్ర నర్సాపూర్ కు రాత్రి చేరుకున్నది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ 3వా సారి అధికారంలోకి వస్త రాజ్యాంగాన్ని మారుస్తానని అనాడం దుర్మార్గమని మండిపడ్డారు. రాజ్యాంగం ఉండటం వలనే భారత దేశానికి ప్రపంచంలోనే గుర్తింపు వచ్చిందని, అనేక దేశాలు సరైన విధివిధానాలు లేక పరిపాలనలో లోపాలు ఉన్నాయని గుర్తుచేశారు. భారత దేశం లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర భారత దేశమని ఈ దేశంలో ప్రాంతాలకు, భాషలకు, జాతులకు, మతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి ఉండేలా ఉన్న రాజ్యాంగాన్ని మరుస్తమంటే ఊరుకునేది లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొలిట్యూరో సభ్యుడు ర్యకం శ్రీరాములు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శివ, రాష్ట్ర జై భీమ్ సైనిక్ దల్ కన్వీనర్ పురుషోత్తం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన రాజు, జిల్లా అధ్యక్షులు సంజీవ, జిల్లా నాయకులు పెంటయ్య, యువజన సంఘం అధ్యక్షుడు నరేష్ నాయకులు శ్రీకాంత్, చంద్రం, భిక్షపతి, రాంచందర్, యాదగిరి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం చేసిన కోడూరు శివకుమార్ గౌడ్



**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** మృతురాలి కుటుంబానికి సామాజిక నేత, బీఆర్ఎస్ నాయకులు కోడూరు శివకుమార్ ఆర్థిక సహాయం అందజేశారు. ఆదివారం మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన కుచన సిద్దమ్మ అనారోగ్యంతో మృతిచెందడంతో వారి కుటుంబాన్ని కోడూరు శివకుమార్ గౌడ్ పరామర్శించారు. మృతురాలి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. వారి వెంట కుందారపు యాదగిరి, ఏనుగుల రమేష్, తదితరులున్నారు.

## ఆలయ అభివృద్ధి కోసం ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/కౌడిపల్లి :** మండల పరిధిలో తునికి శివారులో గల శ్రీ నల్లపోచమ్మ ఆలయం అభివృద్ధి కోసం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన శివ్వంపేట మండల బిఆర్ఎస్ నాయకులు బుద్దుల బిక్షపతి, ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ నల్ల పోచమ్మ అమ్మవారికి అభివృద్ధి కోసం పదివేల ఆర్థిక సాయం అందించడం జరిగిందని, భక్తులు కోరుకున్న కోరికలు తీర్చే అమ్మ వారి దయవల్ల నర్సాపూర్ తాలూకా ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు దొంతుల దుర్గయ్య, ఆలయ జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి భక్తులు పాల్గొన్నారు.

## యువత రాజకీయాల్లోకి రావాలి



**ప్రజాపక్షం/నర్సాపూర్ :** మెదక్ లోక్‌సభ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటానని నర్సాపూర్ మండల పరిధిలోని అహ్మద్ నగర్ గ్రామానికి చెందిన దాడిగా రాజేందర్ అన్నారు. శనివారం నర్సాపూర్ పట్టణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా ఎంపీ గా పోటీ చేస్తానని అన్నారు .ఇప్పటివరకు మెదక్ ఎంపీగా గెలుపొందిన నాయకులు ఈ ప్రాంతంలో ప్రజలను పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. తనకు మెదక్ ఎంపీగా అవకాశం ఇస్తే మెదక్ జిల్లాను అభివృద్ధి చేయాలన్నదే నా లక్ష్యమని ఆయన అన్నారు. తను సర్పంచ్ గా ప్రజలకు అనేక సేవలు అనుభవం ఉందని ప్రజల బాధలు కష్టాలు తెలిసిన వ్యక్తినని అన్నారు. తను బహుజన వాదిగా మెదక్ పార్లమెంట్ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉంటున్నందున బహుజనులందరూ తనను ఎంపీగా గెలిపించాలని ఆయన కోరారు.

## ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా

**ప్రజాపక్షం/రేగోడు :** రేగోడు మిషన్ భగీరథ పథకం తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో గ్రామాలలో ట్యాంకర్ల ద్వారా ప్రజలకు తాగునీరు అందిస్తున్నారు. మండల కేంద్రం రేగోడ్ లో రెండు రోజులుగా మిషన్ భగీరథ తాగునీరు నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది ట్యాంకర్ ద్వారా తాగునీరు సరఫరా చేస్తున్న అందడం లేదని అంటున్నారు. ఉగాది పండుగ ముందు తాగునీటి సమస్య రావడంతో వ్యవసాయ బోర్ల వద్దకు ప్రజలు పరుగులు తీస్తున్నారు మిషన్ భగీరథ పథకం మెయిన్ పైప్ లైన్ పగిలిపోవడంతో నీటి సరఫరా నిలిచిపోయిందని అధికారులు తెలిపారు. పైప్లైన్ మరమ్మతు పనులు జరుగుతున్నాయని రెండు రోజుల్లోనే మిషన్ భగీరథ తావినీరు యధావిధిగా సరఫరా చేస్తామని తెలిపారు. గ్రామాలలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది ఇప్పటికైనా అధికారులు గ్రామాలలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## రేగోడు మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలు ప్రశాంతం

### 94శాతం మంది విద్యార్థులు హాజరు

**ప్రజాపక్షం/రేగోడు :** మోడల్ స్కూల్ లో 202425 విద్యా సంవత్సరానికి సంబంధించి 6వ తరగతి నుంచి పదో తరగతి వరకు ప్రవేశాల కోసం నిర్వహించిన అడ్మిషన్ టెస్ట్ ప్రశాంతంగా కొనసాగాయి. 6వ తరగతిలో ప్రవేశాలకోసం 128 దరఖాస్తు చేయగా, 120 హాజరయ్యారు. 7వ తరగతికి 14 మందికి 11 మంది, 8వ తరగతికి 22 మందికి 21 మంది, 9వ తరగతికి 19 మందికి 19 మంది, పదో తరగతికి 6 మందికి ఐదుగురు విద్యార్థులు హాజరయ్యారు. మొత్తానికి 6వ తరగతికి 94 శాతం, 7 నుంచి 10 తరగతులకు 92 శాతం విద్యార్థులు హాజరయ్యారు. ప్రిన్సిపాల్ జయప్రకాష్ తెలిపారు.

# సిపిఆర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**ప్రజాపక్షం/హనుమకొండ :** అకస్మాత్తుగా వచ్చే గుండెపోటు ప్రమాదాల నుండి మనిషి ప్రాణాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ సిపిఆర్‌పై సరైన అవగాహన కలిగి ఉండాలని ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ రామక శ్రీనివాస్ అన్నారు. ఆదివారం హనుమకొండ రాంనగర్‌లోని శ్రీనివాస హార్ట్ సెంటర్‌లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సిపిఆర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం వయస్సుతో నిమిత్తం లేకుండానే ఎంతో మందిద అకస్మాత్తుగా గుండెపోటుకు గురై సకాలంలో వైద్యసేవలు అందక మరణించడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలో ఆసుపత్రికి దూరంగా ఉన్న సమయంలో గుండెపోటుకు గురైన వ్యక్తిని సిపిఆర్ చేసి ప్రాణాపాయం నుండి కాపాడవచ్చని తెలిపారు. సడెన్ కార్టియాక్ అరెస్టుకు గురైన వ్యక్తిని ప్రత్యక్షంగా చూస్తున్న వారు తమ చేతులతో సమర్థవంతమైన చాతి మర్థన చేయడం ద్వారా అతనిని బతికించే అవకాశాలు మెరుగుపడవచ్చునని చెప్పారు. సిపిఆర్ చేయడంతో పాటు వెంటనే అత్యవసర వైద్య వ్యవస్థ అయిన 108కు సమాచారం ఇచ్చి సకాలంలో వైద్యం అందించే ఏర్పాటు చేయాలని సూచించారు. సడెన్ కార్డియాక్ అరెస్టుకు అనేక కారణాలు ఉన్నాయని, ప్రస్తుతం సురక్షితమైన ఆహారం, నీరు అందకపోవడంతో పాటు మద్యం, పొగాకు ఉత్పత్తులు, డ్రగ్స్, సరైన వ్యాయామం లేకపోవడం లాంటి కారణాలతో గుండెపోటుకు గురవుతుంటారని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) మని ఆరోగ్యం మనహక్కు అన్న నినాదం ఇచ్చిందని, దీని ద్వారా ప్రతి ఒక్కరికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరైన వైద్య సదుపాయాలు, సౌకర్యాలు అందుబాటులో ఉంచాల్సిన భాద్యత ఉందని అన్నారు. ఇతర హక్కుల మాదిగిగానే ప్రతి ఒక్కరికి జీవించే హక్కును కూడా ప్రభుత్వాలు కాపాడాల్సిఉందన్నారు. ముఖ్యంగా ఆదివాసీ, గిరిజన ప్రాంతాల్లో కూడా నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయా లేదా అన్నది ప్రభుత్వాలు



చూడాలని సూచించారు. గుండెపోటుకు గురై వ్యక్తులు మరణిస్తే అది వారి కుటుంబానికే కాక సమాజానికి కూడా నష్టమని చెప్పారు. ఈ క్రమంలో తమ శ్రీనివాస హార్ట్ సెంటర్ ఆధ్వర్యంలో 2009 నుండి ఆకస్మికంగా గుండెపోటు వచ్చినప్పుడు చేయాల్సిన సిపిఆర్‌ప అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులకు సిపిఆర్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిఎంహెచ్ఒ డాక్టర్ పి. సాంబశివరావు, టియుడబ్ల్యూజె జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్ పాల్గొన్నారు.

## యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/తరిగొప్పుల :** మండలంలోని అక్కరాజుపల్లి గ్రామంలో ఇటీవల మంచినీళ్ల యాదయ్య అనారోగ్యంతో మృతిచెందడం జరిగింది. దీంతో వారి కుటుంబాన్ని పరామర్శించి యూనిక్ యూత్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మిండ్లపురం కర్ణాకర్ ఆధ్వర్యంలో రూ.3వేలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు రవితేజ, గిరధర్, రజినికాంత్, రాజు, రంజిత్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత



**ప్రజాపక్షం/జఫర్గడ్ :** జఫర్గడ్ మండలంలోని ఉప్పుగల్ గ్రామంలో రేషన్ బియ్యం తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పుగల్లు గ్రామంలో ఎలక్షన్ టీం జఫ్ఫార్గఢ్ పోలీసులు కలిసి వాహనాలు తనిఖీ చేస్తున్న బొలెరో వాహనం లొ తనిఖీ చేయకు అందులో ప్రజలకు సరఫరా చేసే రేషన్ బియ్యం 33.5 ల ఉండడంతో ఇద్దరూ నిందితులను అదుపులోకి తీసుకుని బియ్యం, వాహనం ను స్వాధీనం చేసుకున్నారు. వారి పై చట్ట ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది అన్నారు. పట్టుకున్న రేషన్ బియ్యం సివిల్ సప్లై అధికారులకు అప్పచెప్పడం జరిగిందని తెలిపారు.

## రంగనాయకమ్మ సాహిత్య పురస్కారం అవార్డుల ప్రకటన

**ప్రజాపక్షం/హన్మకొండ :** చెన్నమనేని రంగనాయకమ్మ స్మారక సాహిత్య పురస్కారం అవార్డులను ఏప్రిల్ నెలాఖరులో హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమంలో అందించనున్నట్లు శ్రీలేఖ సాహితీ సంస్థ అధ్యక్షులు డాక్టర్ టి. శ్రీరంగస్వామి, ఉపాధ్యక్షులు పల్లె శ్రీను ఒక ప్రకటనలో తెలిపారు. తమ సాహిత్య పురస్కారం ప్రకటనకు స్పందించి పుస్తకాలను పంపిన రచయితలు,కవులకు వారు అభినందనలు తెలిపారు. ఈ అవార్డులకు న్యాయ నిర్ణేతలుగా డాక్టర్ శ్రీరంగాచార్య, ఆచార్య ఎస్వీ రామారావు,శ్రీమాన్ ముడుంబై వరదాచార్య వ్యవహరించారని వారు తెలిపారు. వేదాంత దేశికులు శ్రీదేవి మురళీధర్, హైదరాబాద్‌ను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు, అలాగే ప్రత్యేక పురస్కారాలకు గాను ఆళ్వారుల చరిత్ర పద్యకావ్యము,వేంకట రమణ మూర్తి, నంద్యాల,రాయరత్న మంజూషగార రంగనాదం, రాజాం, శ్రీకాకుళం నకు అందజేయనున్నట్లు వారు తెలిపారు.

## ఎల్‌బి కళాశాలలో ఘనంగా స్వర్ణోత్సవ సంబురాలు





**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** నగరంలోని లాల్ బహదూర్ కళాశాలలో స్వర్ణోత్సవ సంబరాలలో భాగంగా ఆదివారం కళాశాలలో పూర్వ అధ్యాపకులు, పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ డిహెచ్ రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు 1970 నుండి 2023 వరకు విద్యను అభ్యసించినవారు. సుమారు 1000 మంది విద్యార్థిని విద్యార్థులు, కళాశాల పూర్వ అధ్యాపకులు పాల్గొన్నారు. కళాశాల కామర్స్, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు గోపీచంద్, ట్రెజరర్ వైద్యనాథ్, పాల్ట్రీ సైన్స్ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఎండి సిరాజుద్దీన్, కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్‌లు మదన్మోహన్, సూర్యనారాయణ, స్వదేశ్, ధర్మేంద్రరావు, సత్య పరమేశ్వర్, రిటైర్డ్ అధ్యాపకులు భాగ్యవతి, యాదగిరి, సీతారామారావు, మోహనరావు, ప్రొఫసర్ విజయబాబు, మహేందర్ రెడ్డి, రమణాచారి, పద్మనాభరావు, పూర్వ విద్యార్థులు ఏసీబీ కుమార్, బండి రజనీ కుమార్, చిన్న, రాణా ప్రతాప్ పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. కళాశాల పూర్వ విద్యార్థులు రిటైర్డ్ అధ్యాపకులు కళాశాల అభివృద్ధిలో తమ వంతు కృషి అందిస్తామని, కళాశాల అభివృద్ధికి పాటుపడతామని, సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడంలో ముందుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, అల్యూమిని సెక్రటరీ డాక్టర్ రాఘవేందర్ రెడ్డి, అధ్యాపక అధ్యాపకేతర, బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధి కోసమే బిఆర్‌ఎస్ దీక్షలు



**ప్రజాపక్షం/పాలకుర్తి :** అధికారం కోల్పోయిన బీఆర్‌ఎస్‌పార్టీ రాజకీయ లబ్ది కోసమే దీక్షలు చేస్తున్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, పార్టీ నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు అన్నారు. ఆదివారం మండల కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సి రాజేందర్‌రెడ్డిల ఆదేశాల మేరకు ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికలలో రైతులు, ప్రజలు గుణపాఠం చెప్పారని కళ్లు లేని కబోదుల్లా బీఆర్‌ఎస్ నాయకులు వ్యవహరిస్తున్నారన్నారు. రాజకీయ డ్రామా కోసమే వారు పంటలు ఎండిపోయాయని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. పదేళ్లుగా పట్టని రైతులు ఇప్పుడు గుర్తుకొచ్చారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు దుష్ప్రచారం చేయడం తగదన్నారు. రైతు దీక్షకు రైతులు రాకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రజా సంక్షేమంతోపాటు ప్రజల సమస్యల పరిష్కారం కోసం ముందుండి కృషి చేసేది ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఇంచార్జి ఝాన్సిరెడ్డిలు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. ఈ సమావేశంలో పార్టి నాయకులు బైరు బార్గవ్, మాదాసు హరీష్, లావుద్య భాస్కర్, మాజీ ఎంపీపీ గద్దం యాకసోమయ్య,గుగ్గిల్ల ఆదినారాయణ, కమ్మగాని ఆంజనేయులు, మదన్‌మోహన్‌రెడ్డి, రమేష్, మొలుగూరి యాకయ్య, చిలువేరి సంపత్, శ్రీను, మదు, అశోక్, ఎల్లయ్య పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య



**ప్రజాపక్షం/రఘునాథపల్లి :** ఓ వైపు ఆర్థిక ఇబ్బందులు, మరోవైపు భార్య, భర్తల మధ్య తగాదంతో ఓ యువకుడు మనస్థాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ఫతేషాపూర్‌లో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఫతేషాపూర్ గ్రామానికి చెందిన బంద వీరయ్యవీరమ్మ దంపతుల చిన్న కుమారుడు ఉమేష్ (32) గతేడాది జనగామకు చెందిన చైతన్యతో వివాహం జరిగింది. ఉమేష్ వ్యవసాయ పనులతోపాటు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో చైతన్య భర్త ఉమేష్‌తో గొడవ పడి పుట్టింటికి వెళ్లింది. శనివారం ఉమేష్ తన భార్యను తీసుకొస్తానని తండ్రికి చెప్పి వెళ్లగా సాయంత్రం తండ్రికి ఫోన్‌చేసి అత్తారింట్లో గొడవ జరిగిందని చెప్పి ఫోన్ కట్‌చేశాడు. రాత్రి అతను ఇంటికి రాలేదు. సోమవారం ఉదయాన్ని వీరయ్య వ్యవసాయ బావి వద్దకు వెళ్లగా అక్కడ కుమారుని వాహనం ఉండడంతో వెతుకగా చెట్టుకింద పడుకున్న కుమారున్ని గుర్తించి వెళ్లగా అప్పటికే మృతిచెంది విగత జీవిగా పడి ఉన్నాడు. దీంతో ఆయన బోరుమనగా చుట్టుపక్క రైతులు పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దూదిమెట్ల నరేష్ తెలిపారు.

## ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్షలు

**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** ఆదర్శ పాఠశాలలో 202425 విద్యా సంవత్సానికి ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్షలను ఆదివారం నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలో 202425 సంవత్సరానికి గాను 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రవేశపరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రవేశ పరీక్షలో 6వ తరగతిలో 100 మంది విద్యార్థులకు గాను 121 మంది దరఖాస్తు చేసుకోగా 116 మంది విద్యార్థులు హాజరుకాగా ఐదుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారన్నారు. ఏడవ తరగతిలో 6 సీట్లు ఖాళీగా ఉన్నాయని, 9వ తరగతిలో 5 సీట్లు ఖాళీగా ఉన్నాయని, 10వ తరగతిలో 2 సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు.

## భువనగిరి పార్లమెంట్ అభివృద్ధి సిపిఎంతోనే సాధ్యం

**ప్రజాపక్షం/జనగామ టౌన్ :** భువనగిరి పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాల అభివృద్ధి సీపీఎం పార్టీతోనే సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ అబ్బాస్ అన్నారు. మండలంలోని పసరమడ్ల గ్రామ సీపీఎం శాఖ సమావేశం గడ్డం ప్రభాకర్ అధ్యక్షతన జరుగగా ఈ సమావేశానికి సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ అబ్బాస్ హాజరై మాట్లాడుతూ గత పాలకుల పుణ్యమా అని భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో అభివృద్ధిలో ఆమడదూరంలో ఉందన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం అత్యంత ప్రమాదంలో పడిందని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత భారత ప్రజలపై ఉందన్నారు. ఎంతో గొప్ప చరిత్ర కలిగిన ఎర్రజెండాను ఆదరించి ప్రశ్నించే గొంతును పార్లమెంటుకు పంపించి ప్రజా సమస్యల పరిష్కారానికి భువనగిరి పార్లమెంటు అభివృద్ధికి తోడ్పడాలని అందుకు పార్లమెంట్ సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, జిల్లా కమిటి సభ్యులు సుంచు విజేందర్, నాయకులు అన్నబోయిన రాజు, మల్లేశం, యాదగిరి, కరుణాకర్, శ్రీను, స్వాములు, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ పరీక్షల్లో ఫెయిల్ కావడంతో విద్యార్థిని ఆత్మహత్య



**ప్రజాపక్షం/రఘునాథపల్లి :** ఇటీవల జరిగిన డిగ్రీ పరీక్షలలో ఫెయిల్ అయిందన్న కారణంతో మనస్థాపం చెందిన విద్యార్థిని రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. జీఆర్పీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అశ్వరావుపల్లి గ్రామానికి చెందిన మాశ పరమేష్ కుమార్తె సోని (20) డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతుంది. పరీక్షలలో ఫెయిల్ అయ్యానన్న మనస్థాపంతో ఆమె ఆదివారం ఉదయం నిడిగొండ బ్రిడ్జివద్ద గుర్తు తెలియని ట్రైన్ కింద పడి ఆత్మహత్య చేసుకుంది. రైల్వే అధికారుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న జనగామ జీఆర్పీ పోలీసులు మృతురాలి వద్ద లభించిన ఆధార్‌కార్డ్ ఆధారంగా ఆమెను గుర్తించారు. వెంటనే ఆమె కుటుంబ సభ్యులకు సమాచారం అందించిన పోలీసులు మృతురాలిని పోస్టుమార్టం నిమిత్తం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదుచేసుకునిధర్యాప్తు చేస్తున్నట్లు జీఆర్పీ పోలీసులు తెలిపారు.

## డిటిసిని కలిసిన లారీ ఓనర్స్ ప్రతినిధులు



**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** హసన్‌పర్తి మండలం చింతగట్టులోని హన్మకొండ డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ కార్యాలయంలో డీటీసీ పుప్పాల శ్రీనివాస్‌ను జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కలిశారు. లారీ ఓనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వేముల భూపాల్ ఆద్వర్యంలో డీటీసీని కలిసి 15 సంవత్సరాలు దాటిన వాణిజ్య వాహనాలకు ఫిట్‌నెస్ ఫీజు పెంచిన ఉత్తర్వులపై హైకోర్టు ఇచ్చిన తీర్పును డీటీసీ దృష్టికి తీసుకువచ్చారు. ఫిట్‌నెస్ ఫీజు, రెన్యూవల్ ఫీజు పాత పద్దతిలోనే వసూలు చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి ఎండి జాకీర్, జాయింట్ సెక్రటరీ హుస్సేన్ పాల్గొన్నారు.

## మృత దేహానికి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు



ప్రజాపక్షం/మంగపేట : మంగపేట మండలం చుంచుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ శ్రీను ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తలకు బలమైన గాయం కావడంతో హాస్పటల్లో మృత్యువుతో పోరాడి శనివారం తుది శ్వాస విడిచారు ఆదివారం అంత్యక్రియలు స్వగృహమైన చుంచుపల్లి గ్రామంలో బోడ శ్రీను పార్థివదేహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన జడ్పి చైర్మన్ బడే నాగజ్యోతి జగదీష్ దంపతులు బోడ శ్రీను మృత దేహాన్ని చూడగానే ఒక్క సారిగా బాధకు లోనై కన్నీటి పర్వంతామైనారు వారిని చూసిన పార్టీ నాయకులు ఆశ్చర్యానికి గురి అయినారు శ్రీను పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని మనస్పూర్తిగా ఆ భగవంతుని ప్రార్థిస్తున్న వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, పార్టీ పరంగా అండగా ఉంటామని నాగ జ్యోతి అన్నారు. నివాళర్పించిన మండల నాయకులు మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మి నారాయణ, శ్రీధర్ వర్మ, తుమ్మ మల్లారెడ్డి, తోట రమేష్, చిట్టీమల్ల సమ్మయ్య, చల్లగురుగుల తిరుపతి, నిమ్మగడ్డ ప్రవీణ్, రాజమల్ల సుకుమార్, కర్రి శ్రీను, మోదుగు బాబు, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, గందం కిషోర్, పూజారి రాజు, రాము పాల్గొన్నారు.

## మల్లూరు శ్రీ హేమచలుని సన్నిధిలో వరంగల్ అడిషనల్ కలెక్టర్



ప్రజాపక్షం/మంగపేట : ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు శ్రీ లక్ష్మి నరసింహస్వామిని తెలంగాణ లో యాదగిరి గుట్ట తర్వాత రెండో యాదగిరి గుట్ట గా పిలుసుకొనే శ్రీ హేమాచల లక్ష్మి నరసింహుని సన్నిధిలో ఆదివారం వరంగల్ అడిషనల్ కలెక్టర్ సంధ్యా రాణి దంపతులు దర్శించుకున్నారు. ముందుగా ఆలయ సంప్రదాయం ప్ర కారం ఆలయ అర్చకులు రాఘవ చార్యులు స్వాగతం పలికారు. తరువాత గర్భాలయంలో స్వామి వారికి వారి పేరు మీద అర్చన చేసి స్వామి వారి విశిష్టత వివరించి తదనంతరం ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు శేషవస్త్రాలు అందచేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రాజశేఖర్ శర్మ, రాఘవ చార్యులు, ఈశ్వర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మహనీయుల జయంతోత్సవ కమిటీ ఎన్నిక

ప్రజాపక్షం/భీమదేవరపల్లి : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో మహనీయుల జయంతోత్సవ కమిటీ ఎన్నిక జరిగింది. ఆదివారం ములుకనూరులోని స్థానిక ఎస్ఆర్‌కె పాఠశాల ఆవరణంలో మాజీ మహనీయుల కమిటీ అధ్యక్షుడు మాడుగుల అశోక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు తూముల సదానందం, చెప్యాల ప్రకాష్, కండె సుధాకర్, దేగల సారయ్య హాజరైయ్యారు. ఈ సందర్భంగా మహనీయుల జయంతోత్సవ కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మాట్ల వెంకటస్వామి, ఉపాధ్యక్షుడు బొల్లంపెల్లి రాజు, ఎల్తూరి ప్రేమ్‌రాజ్, కొమ్ముల రవీందర్, సిద్ధమల్ల రమేష్, వెంకటేష్, మేక స్వామి, నాగిళ్ల చందర్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శి గజ్జెల రమేష్, కార్యదర్శులు మాడుగుల రమేష్, మోహన్, మధుకర్, అశోక్, నగేష్, సురేష్, ప్రవీన్, నరేష్, కిరణ్, చక్రపాణి, సురేష్‌లను ఎన్నికైయ్యారు. కోఆర్డినేటర్లు గడిపె అరుణ్ కుమార్, మాడుగుల సంపత్‌లను ఎన్నుకున్నట్లు అంబేద్కర్ సంఘ నాయకులు తెలిపారు.

## చలివేంద్రం ప్రారంభించిన తహసీల్దారు



ప్రజాపక్షం/సంగెం : సంగెం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఎదుట ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని తహసీల్దారు రాజ్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రవీందర్, ఆర్ఐ బాలాజీ, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్‌కౌంటర్‌పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

మాజీ ఎంపి సీతారాంనాయక్

ప్రజాపక్షం/గోవిందరావుపేట : ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో జరిగిన ఎన్‌కౌంటర్‌పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని మాజీ ఎంపి అజ్మీర సీతారాంనాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని పస్రా గ్రామంలో కొండ్రెడ్డి చెన్నారెడ్డి ఫంక్షన్‌హాల్‌లో బిజెపి మండలాధ్యక్షుడు మద్దినేని తేజ రాజు అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీతారాంనాయక్ హాజరై మాట్లాడారు. వెంకటాపురం మండలంలో జరిగిన ఎన్‌కౌంటర్‌పై ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందించకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఒకప్పుడు మావోయిస్టులు ప్రగతి భవన్‌ను పేల్చివేసి నిబద్దతను చాటుకోవాలని మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రస్తుతం జరుగుతున్న ఎన్‌కౌంటర్లపై ఎందుకు నోరు మెదపడం లేదని అన్నారు. నిజమైన ఎన్‌కౌంటర్ ఆ బూటకపు ఎన్‌కౌంటర్ అన్నది ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోతే ప్రజలకు ఎలా తెలుస్తుందని అన్నారు. ప్రభుత్వంపై స్పష్టమైన సమాధానం లేకపోవడం ప్రభుత్వం అసమర్థ పాలనకు అద్దం పడుతుందని అన్నారు. కాంగ్రెస్ 4 నెలల పరిపాలనలో రాష్ట్రంలో కరువు విలయతాండవం చేస్తుందని కరువుతో రైతులు పంటలు ఎండి ఆత్మహత్యలకు దారి తీస్తున్నాయని కరువు మండలాలుగా ప్రకటించకపోవడం కరువుపై నివేదిక కేంద్రానికి పంపకపోవడం ప్రభుత్వం చేతకానితనాన్ని ప్రజలకు తెలియపరుస్తుందని అన్నారు. ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తానని రెండు లక్షల రుణమాఫీ చేస్తామని రైతు కూలీలకు రూ.12వేల సహాయం అందిస్తామని అమలు కానీ ఆచరణ సాధ్యం కానీ హామీలతో వచ్చిన ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను గెలిపించి ఆర్థిక అభివృద్ధికి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం, జిల్లా ఇన్‌చార్జి నరోత్తంరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఏనుగు రవీందర్‌రెడ్డి, ప్రచార కన్వీనర్ రుద్రారం సురేష్, పార్లమెంట్ కోకన్వీనర్ తక్కెళ్ళపల్లి దేవేందర్‌రావు, బిజెపి సీనియర్ నాయకులు జాడి వెంకట్ కర్ర సాంబశివుడు, జిల్లా మహిళా అధ్యక్షురాలు నామవరపు రమాదేవి, కొత్త సుధాకర్‌రెడ్డి, సత్యనారాయణ, నరేంద్రబాబు, మండల కమిటీ నాయకులు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## కోతుల నివారణకు చర్యలేవి..?

భూపాలపల్లిలో వానరాల గోల

అధికారులు నిర్లక్ష్యం వీడాలి



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి జిల్లా లో ప్రజలను కోతుల బెడద కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. ఆహారం దొరక్క గ్రామాల్లో ఇండ్ల మీద, పంట పొలాల మీద పడి ప్రజలు, రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న పరిస్థితి నెలకొంది. దీంతో ప్రజలు బయటికి వెళ్లా లంటేనే భయాందోళనకు గురవుతున్నారు. గుంపులు గుంపులుగా సంచరిస్తూ ప్రజలపై దాడి చేస్తున్నాయి. వాటి నుంచి తప్పించుక బోయి ఎంతో మంది గా యాల పాలైన పరిస్థితి ఉంది. భూపాలపల్లి మున్సి పాలిటీ పరిధిలో సింగరేణి రిటైర్డ్ కార్మికుడు చెట్లకు నీళ్ళు పడుతుండగా 10కి పైగా కోతులు అతని పై దాడి చేయడంతో తీవ్ర రక్త స్రావం అయింది. వెం టనే స్థానికులు ఆస్పత్రికి తరలించారు. పట్టణంలోని పలు వార్డులలో కోతుల బారిన పడి గాయాలైన వారూ ఉన్నారు. జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ సెం టర్లో కోతుల బెడదతో చిరు వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారు. చేసేదేమీ లేక చిన్న చిన్న ఇనుప జాలీలు ఏర్పాటు చేసుకొని బతుకు జీవుడా అంటూ కాలం వెళ్లదీస్తున్నారు. జిల్లా కేంద్రంతో పాటు జిల్లా వ్యాప్తంగా 12 మండలాల్లోని 241 గ్రామ పంచాయతీల్లోనే ఇదే పరిస్థితి నెలకొంది. ఇక మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు ఒంటరిగా బయటకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. అలాగే రైతులు కూడా తీవ్ర భయాందోళన చెందుతున్నారు. చేతికి వచ్చిన పంటలు ఆగం చేస్తుండటంతో ఇబ్బందులుపడు తున్నామని రైతులు వాపోతున్నారు. వరి, మొక్క జొన్న, పెసర, వేరుశనగ, కూరగాయల పంటలు దెబ్బతింటున్నాయని పేర్కొంటున్నారు. అయితే కోతు లను పట్టణాల నుండి అడవి ప్రాంతాల్లోనే ఉండే విధంగా మంకీ ఫుడ్ కోర్టు ఏర్పాటు చేయాలని గతం లోనే ప్రభుత్వం నిర్ణయించింది. ఫారెస్ట్ అధికారులు సైతం కోతుల బెడద సమస్య పరిష్కారా నికి కనీసం సమీక్ష చేయక పోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం. ఇప్ప టికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతిని ధులు, పాలకులు స్పందించి కోతుల బెడద సమస్య పరిష్క రించి పూర్తిస్థాయిలో మంకీ ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేయాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## పక్షులకు దాహం తీర్చుతున్న జ్వాలా చారిటబుల్ ట్రస్ట్



ప్రజాపక్షం/మంగపేట : మండలంలోని జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ పక్షులకు దాహం తీర్చడం కోసం మట్టి చిప్పలను ఏర్పాటు చేశారు. ఎండల తీవ్రత ఎక్కువ కావడంతో పక్షులకు నీళ్ల దొరకకపోవడం వల్ల చాలా పక్షులు చనిపోతున్నాయి. వాటి పరిస్థితి గమనించిన ట్రస్ట్ సభ్యులు ఈ విధంగా మట్టి చిప్పలు ఏర్పాటు చేసి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎమ్మార్వో ఆఫీస్ ఫారెస్ట్ ఆఫీస్ ఎంపీడీవో ఆఫీస్‌లలో వివిధ స్థలాలలో వీటిని అమర్చారు. జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న టువంటి సేవలను మండల ప్రజలు అధికారులు శభాష్ అంటున్నారు. ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ మాట్లాడుతూ, మీకు తోచిన విధంగా పక్షులకు నీళ్ల ఏదైనా చిరు ధాన్యాలను మీ ఇంట్లో గాని ఏదైనా స్థలంలో గాని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ వీరాస్వామి, స్థానిక ఎస్ఐ రవికుమార్, ఎంపీడీవో ఆఫీస్, ఫారెస్ట్ ఆఫీస్ సిబ్బంది ట్రస్ట్ సభ్యులు ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేష్, ట్రస్ట్ గౌరవ సలహాదారులు సయ్యద్ బాబా, ఉపాధ్యక్షులు పుల్లం శెట్టి అజయ్, కస్పా ముకుందం కార్యదర్శి ఆత్మకూరి, సతీష్, కార్యవర్గ సభ్యులు వెంకట్ రెడ్డి, సూర్య రోహిత్ దిలీప్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## జోరుగా అక్రమ మట్టి దందా



ప్రజాపక్షం/ఏటూరునాగారం : ఏటూరునాగారం మండలంలోని శంకరరాజు పల్లి గ్రామంలోని సమీప చెరువులో నుండి ఎలాంటి అనుమతులు లేకుండా జెసిబి వాహనం, పెద్ద ఎత్తున ట్రాక్టర్లతో అక్రమంగా మట్టిని తరలిస్తూ విక్రయాలు జరుపుతూ సొమ్ము చేసుకుంటున్నారు. ట్రాక్టర్ నడిపే డ్రైవర్లు మైనర్లు కావడం వారికి ఎలాంటి డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడం యదేచ్ఛగా పట్టపగలే మట్టిని తరలిస్తూ అందిన కాడికి దోచుకుంటున్నారు. తాసిల్దార్ ఆదేశాల మేరకు సమాచారం అందుకున్న స్థానిక రెవెన్యూ అధికారులు అక్రమంగా మట్టి తరలిస్తున్న ప్రదేశానికి వెళ్లడంతో రెవెన్యూ అధికారులతో అక్రమంగా మట్టి తరలిస్తున్న జెసిబి ఓనర్, పలువురు ట్రాక్టర్ యజమానులు రెవెన్యూ అధికారులపై అమర్యాదగా ప్రవర్తిస్తూ వారి విధులకు ఆటంకం కలిగించారని పలువురు వాపోతున్నారు. ట్రాక్టర్లు జెసిబి ని సీజ్ చేయకుండా అడ్డుపడినట్లు తెలుస్తుంది.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజాపక్షం/పరకాల : పరకాల మండలం మల్లక్‌పేట గ్రామంలోని రాసమల్ల ఐలయ్య అనే వ్యక్తి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా పరకాల తొమ్మిదో వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి ఐలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి మానవతా దృక్పదంతో సహాయం చేయడం జరుగుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లక్‌పేట బూత్ అధ్యక్షులు రామక్రిష్ణ, సుమన్, రాసమల్ల క్రిష్ణ, సిద్ధు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్షణికావేశంలో గృహిణి ఆత్మహత్య

ప్రజాపక్షం/రఘునాథపల్లి : క్షణికావేశంలో ఓ గృహిణి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని అశ్వరావుపల్లిలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అశ్వరావుపల్లి గ్రామానికి చెందిన ప్యారాల సంతోష్‌మంజుల (30) దంపతులకు ఒక కుమారుడు, కూతురున్నారు. కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఆదివారం గ్రామంలో జరిగిన మైసమ్మ దేవత ఉత్సవాలలో పాల్గొని ఇంటికెళ్లారు. ఇంట్లో అత్తామామలతో స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో మనస్తాపం చెందిన మంజుల ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని మృతిచెందింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దూదిమెట్ల నరేష్ తెలిపారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ప్రజాపక్షం/హసన్‌పర్తి : మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విద్యాలయం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 2001.02లో పదో తరగతి చదివిన వారంతా కలుసుకున్నారు. పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఆనాటి గురువులు వెంకటేశ్వర్లు, నరేందర్, విజేందర్‌రెడ్డి, సుధాకర్, కిరణ్, అహ్మద్ గురువులను ఘనంగా సన్మానించారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

### నుజ్జునజ్జుగా మారిన శరీర భాగాలు

**ప్రజాపక్షం/నర్సాపూర్ :** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన ఆదివారం నర్సాపూర్ పట్టణంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం, చింతల్ పల్లి గ్రామానికి చెందిన మద్దల కురువయ్య 45 సంవత్సరాలు అనే వ్యక్తి నర్సాపూర్ లో కుటుంబ సభ్యులతో కలిసి అద్దె ఇంట్లో నివాసం ఉంటూ సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామ సమీపంలోని సుగుణ పౌల్ట్రీ పరిశ్రమలో



ఉద్యోగం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. అయితే ఆదివారం నాలుగు గంటల ప్రాంతంలో బైక్ పై సంగారెడ్డి వైపు వెళ్తుండగా పట్టణంలోని హెచ్ పి పెట్రోల్ బంక్ ఎదుట సంగారెడ్డి తూప్రాన్ ప్రధాన రహదారిపై బైకును కారు ఢీ కొట్టింది. దీంతో బైక్ పై ఉన్న కురుమయ్య రోడ్డుపై కింద పడడంతో వెనకాల నుంచి వస్తున్న బోర్ వెల్స్ లారీ కురుమయ్య పై నుండి వెళ్లడంతో శరీర కింది భాగాలు నుజ్జును జై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న నర్సాపూర్ ఎస్సై పుష్ప రాజ్ తన బలగాలతో సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను అక్కడివారిని అడిగి తెలుసుకున్నారు. మృతి దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయమై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ పుష్ప రాజ్ తెలిపారు.

## రేగోడులో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/రేగోడు :** రేగోడు వరి కొనుగోలు కేంద్రాన్ని రేగోడు వ్యవసాయ సహకార సంఘం వద్ద ఆదివారం సీఈఓ ఆఫీసుద్దీన్ ప్రారంభించారు. ధర ఏ గ్రేడ్ 22 3 రూపాయలు బి గ్రేడ్ 21 83 ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ హనుమంతు ప్రసాద్ ఉన్నారు.

## వీరాపూర్‌లో ఘనంగా పోచమ్మ బోనాలు..



**ప్రజాపక్షం/బెజ్జంకి :** మండల పరిధిలోని వీరాపూర్ గ్రామంలో పోచమ్మ బోనాలను ఆదివారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా డప్పు చప్పుళ్ళతో బోనాలు చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ రక్షణ సభను విజయవంతం చేయండి..

**ప్రజాపక్షం/బెజ్జంకి :** నేడు హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో నిర్వహించే రాజ్యాం రక్షణ బహిరంగ సభను విజయవంతం చేయాని జాతీయ మాల మహనాడు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాసూరి మల్లికార్జున్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మాల మహనాడు వ్యవస్థాపక అధ్యక్షులు అద్దంకి దయాకర్‌తో పాటు టిజేఏసి చైర్మెన్ ప్రొ.కోదండరాం, ఆకునూరి మురళి ఐఏఎస్, మల్లెపల్లి లక్ష్మ య్య పాల్గొని దిశా నిర్ధేశం చేస్తారని తెలిపారు. రాష్ట్రంలోని నలుమూలల నుండి మేధావులు, ప్రజాప్రతినిధులు, నిరుద్యోగులు, ఆయా ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హజరై విజయవంతం చేయాలని కోరారు.

## అనారోగ్యంతో యాకయ్య మృతి

**ప్రజాపక్షం/నెక్కొండ :** ప్రజలకు సుపరిచితుడు అభ్యుదయ భావాలు గల రామారావు యాదయ్య నిరుపేద కుటుంబానికి చెందినవాడు ఆదివారం అనారోగ్యంతో చెందాడని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు. అభ్యుదయ భావాలు గల యాకయ్య సౌమ్యుడు మండల కేంద్రంలో అందరి చేత గాంధీ అని ముద్దుగా పిలుపించుకునే నెక్కొండ గాంధీ మృతి ఆయన కుటుంబానికి, అభ్యుదయ భావాల గల వారికి, మండల ప్రజలకు, పట్టణ ప్రజలకు, తీరని లోటని, పిఏసిఎస్ చైర్మన్ మారం రాము, సీనియర్ న్యాయవాది ఎస్‌కె అబ్దుల్ నబీ, కొమ్ము రమేష్ యాదవ్, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, ప్రముఖ కవి రాపాక శ్రీనివాస్‌లు అన్నారు.

## ఆరూరి సమక్షంలో బిజెపిలో చేరిక



**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ పైడిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కంది రాజేందర్, ప్యాక్స్ డైరెక్టర్ లింగం కోటితోపాటు పలువురు బీజేపీ వరంగల్ పార్లమెంటు అభ్యర్థి ఆరూరి రమేశ్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆరూరి రమేశ్ మాట్లాడుతూ.. మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ వరంగల్ పార్లమెంటు అభ్యర్థిగా నాకు మద్దతు తెలపడానికి ఇంత పెద్ద ఎత్తున బీజేపీలో చేరుతున్న ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు. ఈ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజానీకానికి సేవ చేసే అవకాశం దొరకడం అదృష్టంగా భావిస్తున్నాని, ఈ పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ శ్రేణులు అహర్నిశలు నా గెలుపు కోసం కృషి చేయాలని పార్టీలో చేరిన ప్రతీ ఒక్కరిని అందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ ఛైర్మన్ వనంరెడ్డి, మాజీ రైతు బంధు కన్వీనర్ బుద్దె శ్రీనివసా, డివిజన్ అధ్యక్షుడు తిరుపతి పాల్గొన్నారు.

## జోరందుకున్న బిజెపి ఇంటింట ప్రచారం

**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే ఒక్క బీజేపీ పార్టీతోనే సాధ్యమని, బిజెపి జిల్లా నాయకులు బ్రహ్మం, కాల రాములు, మండల అధ్యక్షులు యాదగిరి, అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన అల్లాదుర్గంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, ఎల్లవేళలా దేశ సంరక్షణకు అనేక వ్యూహాలు అమలు చేస్తూ ప్రపంచంలోనే భారతదేశం అగ్రగామిన నిలిపిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీ దేనన అన్నారు. దేశంలోని బలహీన వర్గాల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక వ్యక్తి మోడీ అని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో జహీ



రాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని వారు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సాయిల్ గౌడ్, నాయకులు జైశ్రీరామ్ యూత్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, నాయకులు బాలు, రమేష్, దుర్గేష్, అశోక్. సంతోష్, అనిల్, కిష్టయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా జర్నలిస్టులు



**ప్రజాపక్షం/కొండపాక :** ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా జర్నలిస్టుల పాత్ర కీలకమైనదని ఎఫ్డిసి మాజీ ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డిలు అన్నారు.కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో ఉమ్మడి కొండపాక మండల జర్నలిస్టుల సంఘం నూతన కార్యాలయాన్ని ఉమ్మడి కొండపాక మండలం జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు చిలుముల వెంకటేశంతో కలిసి ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రభుత్వానికి, సమాజానికి మధ్య వారధిగా ఉంటూ, ప్రజల సమస్యలను నిరంతరం ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృషికి తీసుకొచ్చి పరిష్కరించేలా కృషి చేయడంలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు.జర్నలిస్టు వృత్తి చాలా సాహసోపేతమైనదని అన్నారు.జర్నలిస్టులు ప్రజల పక్షాన నిలబడి, వారికి న్యాయం జరిగేలా కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ భూంరెడ్డి, రైభాస మండల మాజీ కో ఆర్డినేటర్ ర్యాగల దుర్గయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నూనె కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాసరి లింగారావు, శ్రీనివాస్ గౌడ్, మహదేవ్, బాకీ ప్రభాకర్, సురేందర్ రావు, బట్ట పరశు రాములు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం..

**ప్రజాపక్షం/బెజ్జంకి :** మండల కేంద్రంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పెద్దోళ్ళ శ్రీనివాస్ సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం ఎంపిపి లింగాల నిర్మల ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ వేసవిలో చలివేంద్రం ఏర్పాటు చేయడం వలన ప్రజలకు సుదూర ప్రాంతాల నుండి వచ్చే వారికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు అందుకు అయన్స్ క్లబ్ వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఆర్పీ భగత్ సింగ్,కార్యదర్శి



శ్రీనివాస్, సభ్యులు రవీంద్ర ప్రసాద్, కచ్చు రాజయ్య, చేరాల రవిందర్, మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, లింగాల శ్రీనివాస్, జెల్ల ప్రభాకర్,కుబేర్,లోకటి రవి, రదారం బాలయ్య పాల్గొన్నారు.

## గ్రానైట్ లారీలను అడ్డుకున్న గ్రామస్తులు



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రంగయ్యపల్లి కాశ కాలనీ మట్టి రోడ్లపై టిప్పర్ లారీలలో గ్రానైట్ రవాణా తమకు ఇబ్బందిగా మారిందని కాలనీవాసులు ఆదివారం అడ్డుకున్నారు. పక్కనే ఉన్నసైదాపూర్ మండలం అమ్మనగుర్తి గ్రామ శివారులోని గ్రానైట్ క్వారీ నుండి ప్రతిరోజు పదుల సంఖ్యలో లారీలు తమ కాలనీ నుండి భారీ శబ్ధాలులతో వెళ్తు రోడ్లు పూర్తిగా ధ్వంసం చేసాయని వాపోయారు. లారీలలో గ్రానైట్ రవాణాతో ఇండ్లు మొత్తం దుమ్ము ధూళితో నిండిపోయి అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, లారీలను అడ్డుకుని రోడ్డుపై నిరసన చేపట్టారు. లారీల అడ్డగింత సమాచారం తెలుసుకున్న వంగర ఎస్ఐ వెంకటేశ్వర్లు తన సిబ్బందితో కాలనీకి చేరుకుని వారితో మాట్లాడారు. చట్ట ప్రకారం పన్నులు చెల్లించి గ్రానైట్ రవాణా చేస్తున్నారని, కాలనీవాసులకు ఎదైనా సమస్య ఉంటే జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేయాలని సూచించారు. లారీలను అడ్డుకుంటే అందరిపై కేసులు నమోదు చేస్తానని హెచ్చరించారు. నిరసనకారులు, పోలీసులకు మధ్య కాసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. గ్రానైట్ లారీలతో వంగర పివి నగర్, కాశకాలనీ రోడ్లు పూర్తిగా ధ్వంసమై ఉన్నాయి. మట్టిరోడ్డు కావడంతో దుమ్ము ధూళితో స్థానికుల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు త్వరగా సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

## ఐఎంఏ సేవలు ప్రశంసనీయం



### బల్దియా కమిషనర్ అశ్విని తానాజి వాకడే

### పారిశుద్ధ్య సిబ్బందికి ఉచిత గుండె వ్యాధుల శిబిరం

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) వారి సేవలు ప్రశంసనీయం అని బల్దియా కమీషనర్ అశ్విని తానాజి వాకడే అన్నారు. ఆదివారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ ఐ ఎం ఎ హాల్ లో బల్దియా పారిశుధ్య సిబ్బంది కోసం ఐఎంఏ వరంగల్ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత గుండె వ్యాధుల శిబిరాన్ని కమీషనర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి ప్రసంగించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నా ఆరోగ్యం నా హక్కు అనే నినాదంతో ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్యదినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతుందని, నగరాన్ని ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షిస్తున్న పారిశుధ్య సిబ్బంది ఆరోగ్య రక్షణ కోసం స్పందించి సామాజిక దృక్పథం తో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడం అభినందనీయం అని, వేసవి కాలం దృష్ట్యా వడదెబ్బ తగలకుండా తీసుకోను జాగ్రత్తల గురించి అవగాహన కలిగించడం తో పాటు సిఎంహెచ్ఓ సహకారం తో ఐఎంఏ వారు ఓఆర్ఎస్ ప్యాకెట్ లు అందుబాటు లో ఉంచేలా చూడాలని, 14 మంది నిపుణులైన హృద్యోగ డాక్టర్ లతో సిబ్బంది కి స్క్రీనింగ్ పరీక్షలు కొనసాగించాలని కమీషనర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా పారిశుధ్య సిబ్బంది కి ఉచితం గా బిపి షుగర్ పరీక్షల తో పాటు అవసరం మేరకు 2డి ఎకో పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా॥ కాళీ ప్రసాద్ రావు రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి, బల్దియా ముఖ్య ఆరోగ్యాధికారి డా॥ రాజేష్, ఐఎంఏ వరంగల్ అధ్యక్షులు డా॥ మహమ్మద్ అన్వర్, సెక్రెటరీ డా॥ బింగి శ్రీనివాస్, ట్రెజరర్ డా॥ దిడ్డి శ్రావణ్ కుమార్, డాక్టర్ అజిత్ ముహమ్మద్, డా॥ నాగార్జున రెడ్డి, కార్డియాక్ డాక్టర్లు రామకృష్ణ, నరేష్ కుమార్, మమత రెడ్డి, రామ్ రెడ్డి, షఫీ, రామ కృష్ణారెడ్డి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.